BHARATH SAMACHAR DIGITAL

17, సెప్టెంబర్ 2025, బుధవారం

భారత్ సమాచార్

ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషిచేయాలి: కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి



భారత్ సమాచార్, ప్రకాశం జిల్లా: పర్యావరణం – పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్లాస్టిక్ వాడకం నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఒక వినూత్న ప్రకటన చేశారు. ఇంటి దగ్గర నుంచి గుడ్డ సంచి, స్టీల్ పెట్టే లాంటివి తెచ్చుకొని చికెన్ కానీ మటన్ కానీ కొనుగోలుకు వచ్చిన వారికి చికెన్ పై రూ.5, మటన్ పై రూ.10 తగ్గింపు అని ప్రకటన చేశారు. ఇలా అందరూ చేస్తే బాగుంటుందని అశాభావం వ్యక్తం చేశారు. దీంతో వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి ఆసక్తి చూపుతారని, త్వరలోనే కూరగాయల కొనుగోలుకి, సరుకులు కొనుగోలుపై కూడా ఈ అవకాశాన్ని కల్పించే విధంగా దుకాణాదారులతో మాట్లాడతామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు.

© 2025 Bharath Samachar